

వెంకటపతిరాజు జీవన యాత్ర పుస్తకావిష్కరణ

భీమవరం : గుప్తదాత వెంకటపతిరాజు జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గుప్తదాత వెంకటపతిరాజు జీవన యాత్ర పుస్తకాన్ని జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దాతృత్వానికి దార్శనికులు మంతెన వెంకటపతిరాజు అని, తాను చేసిన దాతృత్వాన్ని మరొకరికి తెలియకుండా అనేక గ్రామాల్లో అనేక సంస్థలకు, నిర్మాణాలకు భూ విరాళాలు ఇచ్చిన ఆయన చిరస్మరణీయుడని తెలిపారు. వెంకటపతిరాజు తక్కువ కాలం జీవించినా విద్య, వైద్యం, ప్రకృతి వైద్య సహకార రంగం భుదానోధ్యమాలకు భూ విరాళం అందించడం గొప్ప విశేషమన్నారు. కుటుంబ సభ్యులు మంతెన రామ కుమార్ రాజు, ప్రముఖ పిల్లల వైద్యులు వెంపాడు రామకృష్ణంరాజు మాట్లాడుతూ వారి అడుగు జాడల్లో కుటుంబ సభ్యులందరం మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ.రంగసాయి, వెంకటరాజు పాల్గొన్నారు.

ఎంఎల్‌సిల గెలుపు బాధ్యత ఎంఎల్‌ఎలపై..!



స్థానిక ప్రజాప్రతినిధుల్లో అసంతృప్తులపై వైసిపి అధిష్టానం అప్రమత్తం

నియోజకవర్గం, డివిజన్లవారీ క్యాంపుల నిర్వహణకు సమాయత్తం

టిడిపి వ్యూహాలతో అధికారపక్ష ఎంఎల్‌ఎలకు ముచ్చెమటలు

ప్రజాశక్తి - పశ్చిమ డెస్క్

'స్థానిక సంస్థల్లో మూడింట రెండొంతులకుపైగా మనవాళ్లే ఉన్నారు.. ఇక ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ పడే సాహసం ఎవరు చేస్తారులే అని అధికారపక్షం భావించింది. స్వతంత్ర అభ్యర్థులను సైతం సామ, దాన, బేధ, దండోపాయాలు ప్రయోగించి పోటీ నుంచి తప్పించొచ్చని తలచింది. అయితే నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసే వరకూ ఉన్న ధీమా ఉపసంహరణ పర్వం ముగిసే ముందు రోజు నుంచి పూర్తిగా సడలిపోయింది. స్వతంత్ర అభ్యర్థులుగా నలుగురు టిడిపి వ్యూహం ప్రకారమే బరిలో ఉండటం, నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసే వరకూ వారు అందుబాటులో లేకుండాపోవడం, అందుబాటులో ఉన్నా వైసిపి నేతల ఒత్తిడికి తలొగ్గకపోవడంతో సీన్ రివర్స్ అయ్యింది. ఇదే సమయంలో మరికొన్ని సమస్యలు వైసిపి అభ్యర్థులను, నేతలను చుట్టుముట్టాయి. ప్రధానంగా స్థానిక సంస్థల నిధుల మళ్లింపు, వాలంటీర్ల వ్యవస్థతో వారికి పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం తదితర అంశాలపై ఇప్పటికే తీవ్ర అసంతృప్తి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల్లో పెద్దఎత్తున నెలకొంది. చివరకు అధికారులు సైతం తమ మాట వినడం లేదనే భావన అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల్లో ఎక్కువగా ఉంది. దీనికి నిదర్శనం సాక్షాత్తూ జెడ్‌పి సమావేశంలోనే అధికార పార్టీకి చెందిన నరసాపురం జెడ్‌పిటిసి తాను అడిగిన పనులకు నిధులివ్వాలని జెడ్‌పి ఛైర్మన్ చెప్పినా జెడ్‌పి సిఇఒ నిధులు మంజూరు చేయడం లేదని అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేయడమే. దీంతో ఎంఎల్‌సి అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంక రవీంద్రనాథ్ పరిస్థితిని వైసిపి పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఎంఎల్‌సి ఎన్నికల ఓటింగ్ పద్ధతి వేరేగా ఉండడం, ప్రథమ ప్రాధాన్యత ఓటుతోపాటు రెండో ప్రాధాన్యతా ఓటు కోసం టిడిపి నేతలు పకడ్బందీగా ముందుకెళ్తున్నట్లు సమాచారం ఉండటంతో ఇప్పటి నుంచి జాగ్రత్తలు తీసుకోకపోతే ఒక ఎంఎల్‌సి స్థానం కచ్చితంగా కోల్పోవాల్సి వస్తుందని అధిష్టానం వద్ద స్పష్టం చేసినట్లు సమాచారం. అదే సమయంలో డెల్టా ప్రాంతంలో కొంత అసంతృప్తులను బుజ్జగించి దారిలోకి తెచ్చే అవకాశం ఉన్నా మెట్ట ప్రాంతంలో పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఏలూరు నగర పాలక సంస్థలో విభేదాలు, చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎల్‌ఎ, ఎంపీల గ్రూపు తగాదాలతోపాటు ఏలూరు జిల్లా ప్రాంతానికి మంత్రి పదవులు లేకపోవడం, ఎంఎల్‌సిగా ఒక్కరికీ ఈ ప్రాంతం నుంచి అవకాశం కల్పించకపోవడం తదితర పరిణామాలు తమ గెలుపు నల్లేరు మీద నడక కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో అధికారపక్షానికి స్థానిక సంస్థల్లో మంచి మెజార్టీ ఉన్నా ఎంఎల్‌సి స్థానం ఒకటి కోల్పోయే ప్రమాదం ఉందనే సమాచారంతో అధిష్టానం సైతం ఒకింత అప్రమత్తమైనట్లు సమాచారం. మండల స్థాయిలో జెడ్‌పిటిసి, ఎంపిపితోపాటు మరో ముఖ్యనేతతో త్రిసభ్య కమిటీ తరహాలో ఏర్పాటు చేసి ఆయా నియోజకవర్గాల ఎంఎల్‌ఎలకు పూర్తి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. తద్వారా అధికార పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఓట్లు పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఓటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందుగానే వివరించాలని భావిస్తున్నట్లు సమాచారం. రెండు, మూడో ప్రాధాన్యత ఓట్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడంతోపాటు పోలింగ్‌కు రెండు రోజుల ముందు ఆయా క్యాంపుల్లోనే నమూనా పోలింగ్ నిర్వహించి లోపాలను సరిదిద్దడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో క్యాంపు రాజకీయాలను నియోజకవర్గాలవారీ నిర్వహించాలని, చివరి రెండు రోజులు డివిజన్‌స్థాయిలోకి మార్చి పోలింగ్ కేంద్రానికి నేరుగా తమ ఓటర్లను తీసుకురావాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో నెలకొన్న అసంతృప్తి, తగాదాలను పరిష్కరించే బాధ్యత పూర్తిగా ఎంఎల్‌ఎల భుజస్కంధాలపై ఉంచాలని నిర్ణయించినట్లు ఆ పార్టీ నేత ఒకరు తెలిపారు. అదే సమయంలో రాజమండ్రి జిల్లాలో విలీనమైన కొవ్వూరు రెవెన్యూ డివిజన్ మండలాల్లో ఓటింగ్ బాధ్యత హోం శాఖా మంత్రి తానేటి వనిత పర్యవేక్షించినా ఏలూరు జిల్లాలో బాధ్యత మాత్రం రాష్ట్రస్థాయి సీనియర్ నేతకు అప్పగించాలని అభ్యర్థులు ఇరువురు అధిష్టానానికి విన్నవించినట్లు సమాచారం. మొత్తానికి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న తెలుగు తమ్ముళ్లు వైసిపి నేతల్లో గుబులు పుట్టిస్తున్నారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు ఎలాగున్నా అన్నిరకాలుగా బలం కలిగి ఉన్నా అధికారపక్షంలో కలవరం సృష్టించడం ప్రతిపక్షాల విజయంగానే చెప్పుకోవచ్చు. ఏదేమైనా వచ్చే సంవత్సరం సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎంఎల్‌సి ఎన్నికలు అధికార పార్టీ ఎంఎల్‌ఎలకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయడంలో ఎటువంటి సందేహమూ లేదు. పోలింగ్ సమీపించేసరికి ఎటువంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచిచూడాలి.

గ్యాస్ ధర తగ్గించాల్సిందే

సిపిఎం ఆధ్వర్యాన ఆందోళనలు



తాడేపల్లిగూడెంలో ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక పోలీసు ఐల్యాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు కరెడ్ల రామకృష్ణ, మడక రాజు మాట్లాడుతూ ఇప్పటికే భారాలతో జనం సతమతమవుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచిందన్నారు. పెంచిన గ్యాస్ ధర తగ్గించే వరకు పోరాడతామన్నారు. గ్యాస్‌కు సబ్సిడీ సొమ్ము సైతం ఎగవేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో జవ్వాది శ్రీను, అగుర్తుల రామోహనరావు, కాలపురెడ్డి కొండలరావు, రౌతు వెంకటనాగేంద్ర, పతివాడ నాగేంద్రబాబు, కన్నంరెడ్డి శివాజీ, కలిగట్ల వీర్రాజు, జవ్వాది శివ, నీరుకొండ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మాధవరంలో

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని మాధవరంలో సిపిఎం ఆధ్వర్యాన దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ నేత పురిటిగడ్డ జయమ్మ మాట్లాడగా గోపాల వెంకట్రావు, మంచాల పాపమ్మ, తానేటి మంగ, ఆకుమర్తి చిన్ని, గురుపల్లి కృప, కడిమి కుమారి, కాకులపాటి సావిత్రమ్మ, తానేటి శ్రావణి, కె.ప్రభావతి, కె.బుజ్జి పాల్గొన్నారు.

పోడూరు: పెంచిన వంటగ్యాస్ ధరను తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెనుమదంలో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు కౌలు శ్రీను, దొంగ నాగేశ్వరరావు, దొంగ నెలబాలుడు, దొంగ చల్లారావు, బొంతు సత్యనారాయణ పాల్గొన్నారు.

పెనుగొండ: పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని స్థానిక కోడిపందేల దిబ్బ వద్ద సిపిఎం ఆధ్వర్యాన గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత షేక్ పాదుషా మాట్లాడగా మాదాసు నాగేశ్వరరావు, గుర్రాల సత్యనారాయణ, నేలపు ఆదినారాయణ, గెద్దాడ శ్రీను, ఏసు, గుడాల వాణి, చింతపల్లి లక్ష్మి, వీరవల్లి లక్ష్మి పాల్గొన్నారు.

ఆచంట: పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో బ్రాహ్మణచెరువు చిన్న వంతెన వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె.సుబ్బరాజు మాట్లాడగా చింతపల్లి లక్ష్మీకుమారి, కోడి శ్రీనివాస ప్రసాద్, ఇందుకూరి వెంకటరాజు, దిద్దే వెంకటరావు, భాస్కర్‌రావు, రామకృష్ణ, లక్ష్మణరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సిబ్బందికి శిక్షణ



మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరుణ్‌బాబు

ప్రజాశక్తి - ఏలూరు

ఓటర్లు తమ ఓటుహక్కును గోప్యతతో వినియోగించుకునేలా పోలింగ్ సిబ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సిబ్బందికి స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్‌బాబు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియపై సిబ్బంది పూర్తి స్థాయిలో శిక్షణ పొంది ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ ముందు రోజే మెటీరియల్‌ను ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ సిబ్బంది తీసుకుని పోలింగ్ స్టేషన్‌కు చేరుకోవాలన్నారు. బ్యాలెట్ పేపర్‌లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు అన్నీ సక్రమంగా ఉన్నాయో, లేదో చూసుకోవాలని, పోలింగ్ కేంద్రంలో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రదర్శించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే పరిశీలించుకోవాలని, వెబ్ కాస్టింగ్‌లో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ అనంతరం పోలైన బ్యాలెట్ బాక్స్ లను వాటిని భద్రపరిచే కేంద్రాలకు తరలించి అక్కడ సిబ్బందికి అందించే వరకు పోలింగ్ సిబ్బందిదే బాధ్యతని అరుణ్‌బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, ఆర్‌డిఒలు పెంచల్‌కిశోర్, ఝాన్సీరాణి, డిఎస్.రాజు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి వెతలు తీర్చరూ

ఇరిగేషన్ ఎఇకి రైతుల మొర



కొణితివాడలో ఇరిగేషన్ ఎఇ వద్ద మొరపెట్టుకుంటున్న రైతులు

ప్రజాశక్తి - వీరవాసరం

కొణితివాడ ఆయకట్టులో నెలకొన్న సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఇరిగేషన్ ఎఇ బి.సత్యనారాయణకు గురువారం మొరపెట్టుకున్నారు. వంతులవారీ విధానంలోను తమకు సాగునీరు సక్రమంగా అందడం లేదని రైతులు వాపోయారు. వీరవాసరం తూర్పు కాలువ పరిధిలో ఉన్న పెనుమంట్ర ఆయకట్టు, వీరవాసరం మండలంలో మరికొంత ఆయకట్టుకు ఉన్న తేడాల వల్ల తమకు సాగునీరు అందడం లేదని కొణితివాడ రైతులు తెలిపారు. కొణితివాడ ఆయకట్టు కంటే పెనుమంట్ర ఆయకట్టు పల్లంగా ఉంటుందని రైతులు తెలిపారు. ఈ క్రమంలో కొణితివాడ ఆయకట్టుకు వంత కేటాయింపు సమయంలో పూర్తిస్థాయి లెవెల్‌లో సాగునీరు విడుదల చేస్తే కాలువ ఎగువ భాగంలో పల్లంగా ఉన్న పెనుమంట్ర ఆయకట్టు ముంపునకు గురవుతుందని రైతులు తెలిపారు. దీంతో ఆ రైతుల ఒత్తిడి మేరకు అధికారులు కాలువ లెవెల్ తగ్గిస్తున్నారని, దీంతో తమ ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని తెలిపారు. విజ్జేశ్వరం నుండి తగినంత సాగునీరు విడుదల చేయడం లేదని, అందువల్లే క్షేత్ర స్థాయిలో సాగునీటి కొరత ఏర్పడుతుందని రైతులు అంటున్నారు. దాళ్వా వరిపైరు పొట్ట దశలో ఉందని, ఈ స్థితిలో సాగునీరు సక్రమంగా అందకపోతే దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు నాగరాజు గోపిరాజు, పెదబాబు, నాగరాజు శ్రీనివాసరాజు, వెంకట్రాజు, కర్రి వెంకటేశ్వరావు ఎఇ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులతో ఇరిగేషన్ అధికారి చర్చించారు. సక్రమంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటానని ఎఇ రైతులకు హామీ ఇచ్చారు.

సిఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు : కలెక్టర్



కలగంపూడిలో హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్‌పి రవిప్రకాష్

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని కలగంపూడిలో సిఎం జగన్ ఈ నెల ఐదో తేదీ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. శాఖలవారీగా పనులన్నింటినీ ఈ నెల మూడో తేదీ సాయంత్రానికి పూర్తి చేయాలని, ఎటువంటి లోటుపాట్లూ ఉండరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కుమార్తె వివాహానికి జగన్ రానున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్‌ను గురువారం కలెక్టర్ ప్రశాంతి, ఎస్‌పి రవిప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలీప్యాడ్ నుండి కళ్యాణ వేదిక వరకూ పూర్తి శానిటేషన్, పూలమొక్కలతో సుందరీకరణ చేయాలన్నారు. అన్నిచోట్లా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, ఇన్‌ఛార్జి జెసి ఎం.సూర్యతేజ, అధికారులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

వల్లూరు రైతు భరోసా కేంద్రం వద్ద ధర్నా



వల్లూరులో రైతు భరోసా కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాశక్తి - ఆచంట

రబీలో ఎలుకల బెడద ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తక్షణం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ అన్నారు. ఇ-పంట నమోదు కొనసాగించాలని, రైతులకు ఎలకల మందు పంపిణీ చేయాలని, శివారు ప్రాంతాలకు సాగునీటి సమస్యను పరిష్కరించాలని, ఖరీఫ్ ధాన్యం ఖర్చుల డబ్బులు వెంటనే రైతులు ఖాతాలో వేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వల్లూరులోని రైతు భరోసా కేంద్రం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల హరేరామ్ మాట్లాడుతూ రబీ పంట పొట్ట దశలో ఉందన్నారు. ఈ దశలో ఎలుకలు బెడద ఎక్కువగా ఉన్నందున సామూహికంగా ఎలుకల నివారణ కోసం చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారిని కోరారు. ప్రస్తుతం వంతుల వారీగా నీరు ఇస్తున్నప్పటికీ శివారు ప్రాంతాలకు అందడం లేదన్నారు. ధాన్యం పట్టుబడి కిరాయిలు వెంటనే ఇస్తామని చెప్పినప్పటికీ చాలా వరకు అందలేదని, వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇందుకూరి సూర్యనారాయణ రాజు, గ్రామ కమిటీ సభ్యులు ఇరింకి ప్రకాశం గంగోలు సూరయ్య, కోమటి గణపతి ఖండవల్లి సామేలు మిద్దె సత్య నారాయణ పాల్గొన్నారు.

రోడ్డుపై కొట్టుకున్న జూనియర్లు, సీనియర్లు

విష్ణు కళాశాల వద్ద ఘటన



ఘర్షణ పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని సీతా పాలిటెక్నికల్ కళాశాలలో జూనియర్, సీనియర్ విద్యార్థులు కళాశాల ఎదురుగా ఉన్న రోడ్డుపై బాహీబాహీకి దిగడం ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. సీనియర్ విద్యార్థి మోటార్ సైకిల్‌పై జూనియర్ విద్యార్థి కూర్చుని ఉండడం వివాదానికి కారణమైనట్లు సమాచారం. దీనిపై సీనియర్ విద్యార్థి జూనియర్ విద్యార్థిపై ఆగ్రహం వ్యక్తం చేసి దుర్భాషలాడటంతో గొడవ పెరిగిందని, అదే సమయంలో సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ మితిమీరడంతో జూనియర్ విద్యార్థులు ఎదురుతిరగడంతో పరిస్థితి చేయి దాటిందని తెలుస్తోంది. సీనియర్, జూనియర్ విద్యార్థులు కాలేజీ ఎదురుగా రోడ్డుపై కొట్టుకోవడంతో స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనను కొందరు వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో చర్చనీయాంశమైంది. దీనిపై కళాశాల యాజమాన్యం, పోలీసులు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

భీమవరం: మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకూ శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల బ్రోచర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే సమాజ ప్రగతి, అభివృద్ధి అన్నారు. 34 ఏళ్లుగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు, వారోత్సవాలు భీమవరంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వారోత్సవాల్లో ఎక్కువ మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. 3వ తేదీన చినరంగనింపాలెం మున్సిపల్ హైస్కూల్లో ఈ వేడుకలను ప్రారంభించనున్నామని నిర్వాహకులు తెలిపారు. 4 నుంచి 7వ తేదీ వరకూ పట్టణంలో వివిధ పాఠశాలలు, కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలపై సదస్సు, బాలికలకు వివిధ పోటీలను నిర్వహించి 8వ తేదీన ముగింపు రోజున బహుమతులు, ప్రశంసాపత్రాలను అందించనున్నట్లు నిర్వాహకులు వివరించారు. కార్యక్రమంలో శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ.రంగసాయి, కంతేటి వెంకటరాజు, ఇందుకూరి. ప్రసాదరాజు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఆపలేరు

సిపిఐ నేత కలిశెట్టి వెంకట్రావు

ప్రజాశక్తి - ఉండి


అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు అన్నారు. గురువారం విజయవాడ ధర్నాకు బయలుదేరిన సిపిఐ నాయకులను ఉండి రైల్వే స్టేషన్‌లో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి ఉండి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ఉద్యమించే హక్కును కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో గంజి రాజు, సనపల శ్రీను, కోన గొల్లయ్య, కర్రి సూరిబాబు, కోరుకొండ రాము, కామన కొండ, మంతెన కృష్ణ తదితరులు ఉన్నారు.

జగనన్న కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - భీమవరం రూరల్

జగనన్న కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ జగనన్న కాలనీలు ఇచ్చి మూడు సంవత్సరాలైనా అనేక చోట్ల మట్టి పూడిక చేపట్టలేదన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే రుణం బేస్‌మెంట్‌కే సరిపోతుందని, ఇది కాకుండా మట్టి పూడిక చేపట్టాలంటే తడిసిమోపెడవుతుందని అన్నారు. ఈ వేసవిలోనైనా స్థలాల పూడిక చేపట్టాలన్నారు. ప్రభుత్వ సాయం రూ.ఆరు లక్షలకు పెంచాలని, లేనిపక్షంలో ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కాలనీల్లో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్, నేతలు బొడ్డు లక్ష్మీపతి, పొన్నమండ నాగేశ్వరరావు, తోటి శుభకర్‌రావు, తిరుమాని నాగేశ్వరరావు, మంద శ్యాంబాబు, కొప్పనాతి నాగార్జున, మంద రాజు పాల్గొన్నారు.



తహశీల్దార్ రవికుమార్ కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

మొదటి ప్రాధాన్యతా ఓటు వేయండి

ఎంఎల్‌సి స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్



నవుదూరులో ప్రచారాన్ని ప్రారంభించిన వీరవల్లి చంద్రశేఖర్

ప్రజాశక్తి - వీరవాసరం

ఎంఎల్‌సి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని వీరవాసరం మండలానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నవుదూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనను గెలిపించడం ద్వారా వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తనకు అనుకూలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరవాసరం, పెనుమంట్ర మండలాల్లో పలువురు ఎంపిటిసిలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఆయన వెంట వీరవాసరం ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, మద్దతుదారులు ఉన్నారు.

కోర్ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు

ఎస్ఆర్‌కెఆర్ కాలేజీ కరస్పాండెంట్ నిశాంత్ వర్మ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఇంజినీరింగ్‌లో సాఫ్ట్‌వేర్‌తోపాటు, కోర్ గ్రూపు విద్యార్థులకు అవకాశాలు బాగా పెరుగుతున్నాయని, ఇప్పటికే తమ కళాశాలలో 75 కంపెనీల నుంచి వచ్చిన ప్రతినిధులు 1660 వరకూ ఉద్యోగావకాశాలు కల్పించారని ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్ఆర్‌కె నిశాంత్ వర్మ తెలిపారు. విద్యార్థులు ఫస్ట్ సెమిస్టర్ పూర్తయ్యే నాటికే ఇన్ని ఉద్యోగాలు పెద్ద ఎత్తున కంపెనీలు రావడానికి విశేష కృషి చేసిన ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డీన్ కెఆర్.సత్యనారాయణ.ను గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జగపతిరాజు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ప్లేస్మెంట్ డే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఐటి ఢిల్లీ డీన్ ప్లానింగ్ డాక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ప్లేస్మెంట్ డీన్ సత్యనారాయణ మాట్లాడారు.

జగన్‌ది పారదర్శక పాలన : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - ఆచంట

లంకగ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలందిస్తూ ముఖ్యమంత్రి జగన్ పారదర్శక పాలన అందిస్తున్నారని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం అయోధ్యలంక, మర్రి మూల గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొని లబ్ధిదారులకు అందిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు అనుసరిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలో లంక గ్రామాలకు అధికశాతం నిధులు వెచ్చించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడలి కృష్ణవేణి, వెంకట్ రెడ్డి, నాయకులు గుడాల శ్రీను పాల్గొన్నారు.

మహిళలు ధైర్యంగా ముందుకెళ్లాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆడపిల్లలు సమాజంలో ధైర్యంగా ముందుకెళ్లాలని వైద్యాధికారి జాన్‌లియో తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఆర్‌పేటలోని సుబ్రహ్మణ్యేశ్వర హైస్కూల్లో వైద్యాధికారులు జాన్ లియో, ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ లియో మాట్లాడుతూ 21వ శతాబ్దంలో కూడా ఆడ పిల్లలను కాపాడుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి రావడం బాధాకరమన్నారు. ఆడ పిల్లలు ధైర్యంగా సమాజంలో ముందుకెళ్లాలని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఎఎన్ఎం, హెల్త్ ఎడ్యుకేటర్స్ పాల్గొన్నారు.

పాలకోడేరు: బాలికలను రక్షించాలి, బాలికలను చదివించాలనే నినాదంతో విద్యార్థినుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పాలకోడేరు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ రంగనాయుడు అన్నారు. బేటీ బచావో బేటీ పడావో నినాదంతో పాలకోడేరు, గొరగనమూడి, కుముదవల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బాలికలపై లైంగిక, మానసిక, వివక్షత కూడిన వేధింపులు జరుగుతున్నాయన్నారు. బాలికలను రక్షించేందుకు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ సత్యనారాయణ, సూపర్‌వైజర్లు శంకర్, అయ్యప్ప శ్రీనివాస్, చండీరాణి పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : గవరపేట గ్రామంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచి పాలవెల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ప్రశాంతి, ఎఎన్ఎం కనకదుర్గ, ఎంపిహెచ్ఎ.ప్రసాద్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

4న అల్లూరి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 4వ తేదీ శనివారం చింతపర్రులో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ధర్మరావు ఫౌండేషన్ ఛైర్మన్ నిమ్మల రామానాయుడు చెప్పారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంత్యుత్సవాలు ఏడాదిపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతినెల నిర్వహించే కార్యక్రమం ఈ నెల 4న చింతపర్రులో సాయంత్రం 5 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

కె లంక పంట కాలువ పరిశీలన

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్ల గ్రామ శివారు, మెరక భూములకు సాగునీరందేలా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కెలంక పంటకాలువను గురువారం పరిశీలించారు. ఆక్వా చెరువులకు పంట కాలువ నుంచి విద్యుత్ మోటార్లతో నీరు తోడకుండా చర్యలు చేపట్టారు. పంట పొలాలకు పూర్తిస్థాయిలో నీరందించేందుకు తహశీల్దార్ టిఎ.కృష్ణారావు, ఎఇలు ఫణిశంకర్, పెద్దిరాజు కృషి చేస్తున్నారు.



కుముదవల్లిలో ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్ నిర్వహిస్తున్న వైద్యులు

ఫ్యామిలీ ఫిజిషియన్‌తో మెరుగైన వైద్యం

ప్రజాశక్తి - పాలకోడేరు

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని డాక్టర్ స్వర్ణ నిరంజని తెలిపారు. కుముదవల్లి గ్రామంలోని సచివాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని పాలకోడేరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రంగ నాయుడు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిరంజని గర్భిణులు, బాలింతలను ప్రత్యేకంగా పరీక్షించి మందులు అందజేశారు. అడివిదిడ్డి గ్రామంలో ఉన్న బిపి, షుగర్ తదితర సమస్యలతో వచ్చిన వారిని పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌వి మహాలక్ష్మి, హెచ్‌వి నాగమణి, సూపర్‌వైజర్ అయ్యప్ప శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎం.విజయప్రసాద్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఇబి సిఐ సత్యనారాయణ హెచ్చరించారు. ఎస్‌పి యు.రవిప్రకాష్, ఎస్ఇబి అదనపు ఎస్‌పి ఎటివి రవికుమార్ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం ఎస్ఇబి సిఐ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనుబాబు సిబ్బందితో కలసి గురువారం పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, కాలేజీ చుట్టుపక్కల ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి కాలేజీ వద్ద డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు హోర్డింగులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కలిగేలా చూడాలన్నారు. కాలేజీల్లో యాంటీ డ్రగ్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే డ్రగ్ టోల్ ఫ్రీ నంబర్:14-500, తాడేపల్లిగూడెం ఎస్ఇబి ఫోన్ నంబర్ 9440902433కి తెలియజేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలివే

ప్రజాశక్తి - పోడూరు

పెనుమదంలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పెనుమదం, గుమ్మలూరు, పైడవ, రావిపాడు, వద్దిపర్రు గ్రామాల్లో చెట్ల కొమ్మలు తొలగింపు, మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఇఇ బి.సురేష్ కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైల్వే ట్రాక్‌కు మరమ్మతులు.. గేటు మూసివేత

ముందస్తు సమాచారం లేక ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి - పాలకోడేరు

ఇటీవల భీమవరం, ఉండి నియోజకవర్గాల్లోని పలు రైల్వే గేట్ల వద్ద ట్రాక్‌ల మరమ్మతు పనులు చేస్తున్నారు. రైల్వే ఉన్నతాధికారులు ట్రాక్ మరమ్మతులు చేసిన సమయంలో గేటు మూసేయడంతో ముందస్తు సమాచారం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా మోగల్లు - వేండ్ర గ్రామాల మధ్య రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు బుధవారం ప్రారంభించిన నేపథ్యంలో అప్పటి నుంచి గేటు మూసేశారు. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు వెనుతిరగాల్సి వచ్చింది. ఈ నెల 4వ తేదీ సాయంత్రం 7 గంటల వరకూ ట్రాక్ మరమ్మతుల నిమిత్తం గేటు మూసివేయనున్నట్లు ఆ ప్రాంతంలో అధికారులు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బంది తప్పడంలేదు.



రైల్వే గేట్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

వరికి తెగుళ్ల బెడద



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎడిఆర్ డాక్టర్ దక్షిణామూర్తి

ప్రజాశక్తి - ఆచంట

ప్రస్తుతం వరికి తెగుళ్ల బెడద ఎక్కువగా ఉందని మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థ ఇన్‌ఛార్జి ఎడిఆర్ డాక్టర్ కెఎం.దక్షిణామూర్తి అన్నారు. గురువారం పెనుమంట్ర మండలం మార్టేరులోని వ్యవసాయ పరిశోధన సంస్థలో జరిగిన శిక్షణ, చంద్రశేఖర్ కార్యక్రమానికి తణుకు ఎడిఎ రమేష్, విస్తరణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త ఎంవి.కృష్ణాజీ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో వరిచేనుకు కాండం తులిచే పురుగు, ఆకు ముడత, కొన్నిచోట్ల బ్యాక్టీరియా ఎండాకు తెగులు , అగ్గి తెగులు ఆశిస్తున్నట్లు గుర్తించామన్నారు. బొండాల వంటి రకాల్లో జింక్ దాతులోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే మండల స్థాయి అధికారులు రైతులకు సలహాలు సూచనలివ్వాలని తెలిపారు. పంట పొలాల్లో అవసరానికి మించి రసాయన ఎరువులు వాడరాదన్నారు. తణుకు ఎడిఎ ఎం.రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి డివిజన్‌లోనూ దాదాపు 90 శాతం విస్తీర్ణంలో దాళ్వా వరి నాట్లు పూర్తయ్యాయని, బోర్ల కింద సాగు చేసే వరి పూతదశ నుండి పాలు పోసుకునే దశలో ఉందని తెలిపారు.

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - వీరవాసరం

జగనన్న కాలనీల్లో ఇల్లు నిర్మించు కోలేని వారికి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం మండలం లోని పలు గ్రామాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని సిపిఎం బృందం పరిశీలించింది. వీరవాసరం పంచాయతీ పరిధిలోని తలతాడితిప్ప, మత్స్యపురి, మత్స్యపురిపాలెం గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో లబ్ధిదారులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. పెరిగిన ఇంటి నిర్మాణ సామగ్రి ధరలతో ప్రభుత్వం ఇస్తున్న లబ్ధి ఏమాత్రమూ సరిపోదన్నారు. బృందం పర్యటించిన మూడు గ్రామాలలో 360 మందికి స్థలాలు కేటాయిస్తే అందులో 18 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణం పూర్తి చేయగా అరవై మంది బేస్‌మెంట్ లెవెల్ పూర్తి చేశారన్నారు. మిగిలిన లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించలేదన్నారు. ఇళ్లు నిర్మించుకోలేని వారికి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, పట్టాలు వెనక్కి తీసుకుంటామంటూ బెదిరించడం సరికాదన్నారు. పర్యటనలో బాలం విజయకుమార్, రెడ్డి రామారావు, బళ్ల చిన వీరభద్రరావు, యాళ్లబండి నారాయణమూర్తి, మైగాపుల త్రిమూర్తులు, బొబ్బనపల్లి సూర్యచంద్రరావు, కవురు సుబ్బారావు పాల్గొన్నారు.




వీరవాసరంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

పాలకోడేరు: ప్రభుత్వమే గృహాలు నిర్మించి లబ్ధిదారులకు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి శేషపు ఆశ్రియ్య అన్నారు. గృహ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రియ్య మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. గృహ నిర్మాణ సామగ్రి ధరలు విపరీతంగా పెరిగాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం అందిస్తున్న రూ.1.80 లక్షలు ఇంటి నిర్మాణానికి సరిపోని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు అందించాలని లేకపోతే ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శివకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఎన్.మూర్తి, డి.మరియమ్మ, గెద్దాడ వెంకటేశ్వరరావు, సిర లక్ష్మి, కె.కళ్యాణి, ఎస్.రమేష్, ఎస్.సుబ్బారావు, ఎ.బంగారమ్మ, మేరీ, పద్మ పాల్గొన్నారు.

నేడు ఉచిత వినికిడి పరీక్షా శిబిరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రపంచ హియరింగ్ డే సందర్భంగా ఈనెల 3 నుంచి నెల రోజులపాటు జెపి రోడ్డులోని తేజ హియరింగ్ క్లినిక్‌లో ఉచిత వినికిడి పరీక్షల మెగా క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వైద్యులు కె.దుర్గా ప్రసాద్ తెలిపారు. పది అడుగుల దూరంలో ఉన్న మాటలు, శబ్దాలు వినబడకపోతే వినికిడి లోపం ఉన్నట్లేనని, 5 రకాల వినికిడి సమస్యలున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ కచ్చితంగా 6 నెలలకు ఒక్కసారైనా వినికిడి పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. కోవిడ్ వచ్చిన ప్రతి వంద మందిలోనూ 90 మందికి ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రతి వ్యక్తీ నేడు వినికిడి సమస్యతో బాధపడుతున్నారని ప్రపంచ వైద్యులు చెబుతున్నారని, వినికిడి సమస్యను అశ్రద్ధ చేయొద్దని తెలిపారు. నేడు మార్కెట్లో ఎదుటి వ్యక్తికి కనిపించనంత సూక్ష్మమైన మిషనరీలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటి వినియోగం వల్ల వారి మాట్లాడే మాటలు తప్ప, బయట వెలువడే ఇటువంటి శబ్ద కాలుష్యం రాదన్నారు. ఈ మెగా క్యాంప్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల కోసం 9393532329 నంబరును సంప్రదించాలని కోరారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న డాక్టర్ దుర్గాప్రసాద్

ఎస్‌సిఐఎంలో మాస్టర్ బిజినెస్ కోర్సులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - తణుకురూరల్

చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ కళాశాలలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ వద్ద మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ (ఎంసిఎ), ఎంఎస్‌సి ఫిజిక్స్, మాస్టర్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబిఎ) కోర్సులను ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు బస్సు ఛార్జీలు పెంచుతామని ప్రకటన చేసిందని, అయితే వాస్తవంగా ఉన్న రేట్లకు, ప్రభుత్వం పెంచుతున్న రేట్లకు సంబంధం లేదన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పాలిసెట్, ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వారంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు తణుకులో నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశాలను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి.ప్రసాద్, సహాయ కార్యదర్శులు కె.మణికంఠ, ఎండి.జాన్, జిల్లా కమిటీ సభ్యులు సాయి, కృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

త్వరగా రీసర్వే పూర్తి చేయండి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలో చేపట్టిన రీసర్వే పనులను త్వగా పూర్తి చేయాలని ఆర్‌డిఒ దాసిరాజు ఆదేశించారు. మండలంలోని 16 గ్రామాలకు చెందిన రీసర్వే సిబ్బంది, గ్రామ సర్వేయర్లు, సిబ్బందితో గురువారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివరాలను తెలుసుకొని సకాలంలో పూర్తి చేయాలని అధికాఉలకు సూచించారు. అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. జగన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల నిర్మాణాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణం జరిగేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు, డిఇ రమణ, డిటి రాజకిషోర్, రీసర్వే డిటి ఫరూక్ పాల్గొన్నారు.



ఆకివీడు : మాట్లాడుతున్న ఆర్‌డిఒ దాసిరాజు



ఏలూరుపాడులో డ్రోన్ రీసర్వే ప్రారంభిస్తున్న తహశీల్దార్

కాళ్ల: భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డ్రోన్ రీ సర్వే పనులను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని తహశీల్దార్ టిఎ కృష్ణారావు అన్నారు. గురువారం ఏలూరుపాడులో డ్రోన్ రీసర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణారావు మాట్లాడుతూ త్వరితగతిన రీసర్వేలో అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా రీసర్వేపై విఆర్ఒలు, సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పన కోసమే ఈ రీసర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు కోమటి సుబ్రహ్మణ్యం, బందెల మణికుమార్, ఏలూరుపాడు ఎంపిటిసి చిన్నాపరపు రాంబాబు, జువ్వలపాలెం ఉపసర్పంచి కఠారి లక్ష్మీపతిరాజు, సర్వేయర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

విద్యార్థులు విద్యలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.బాలనాగమణి సూచించారు. గురువారం ముత్యాలపల్లిలోని బండి ముత్యాలమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కొల్లాటి భారతి ఇటీవల ఫిషరీస్ ఆఫీసర్‌గా ఎంపికైన నేపథ్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుంటారన్నారు. ఈ సందర్భంగా కొల్లాటి భారతి తండ్రి బండి ముత్యాలమ్మ దేవస్థానం ఛైర్మన్ కొల్లాటి రామారావు పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేయడానికి 15 వేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రథమ సహాయకులు కోసూరి గోపాలకృష్ణరాజు, నాగరాజ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాగునీటి ఎద్దడి ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలో సాగునీటి ఎద్దడి ప్రాంతాలను ఆకివీడు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ప్రస్తుతం వెంకయ్య వయ్యేరు కాలువకు సాగునీటికి వంతుల వారీ విధానం అమల్లో ఉంది. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ కాలువల ద్వారా పూర్తిస్థాయిలో సాగు నీరు అందిస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి టిఎ.కృష్ణారావు, ఇరిగేషన్ డిఇ సత్యనారాయణమూర్తి, ఇరిగేషన్ ఎఇ ఫణిశంకర్ పాల్గొన్నారు.

సరోజినీ నాయుడు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భారత కోకిలగా సరోజినీనాయుడు తనదైన శైలిలో స్వాతంత్రోద్యమంలో మహాత్మాగాంధీ ప్రశంసలు అందుకున్నారని, ఆమె మహిళా శక్తి అని, ఇటువంటి మహనీయుల పేరిట అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకమని డిఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.అంజనీ కుమార్ తెలిపారు. గురువారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు వర్ధంతి కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ డిఎన్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ఇ మూడో సంవత్సరం విద్యార్థి భానుశ్రీ విద్యలో పరిపూర్ణ ప్రావీణ్యత సాధిస్తోందని, ఆమెకు ప్రముఖ మెజీషియన్ డాక్టర్ మ్యాజిక్ స్టార్ బోస్ రూ.10 వేలు సరోజినీ నాయుడు పేరిట నగదు, అవార్డును అందించి సత్కరించామని తెలిపారు. కార్యక్రమంలో మ్యాజిక్ స్టార్ బోస్, ఏవో ఫణి కుమార్, లైబ్రేరియన్ కె శిరీష, అధ్యాపకులు పాల్గొన్నారు.

సిఐగా రాంబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణ సిఐగా డి.రాంబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన షేక్ అఖిల్ జామ సస్పెండ్ కావడంతో నెల రోజుల తర్వాత రాంబాబు సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి క్రైమ్, కడియంతో పాటు పలు చోట్ల పనిచేశారు. బాధ్యతలు చేపట్టిన కొత్త సిఐకు పాలకొల్లు పట్టణ ఎస్ఐ ముత్యాలరావు, రూరల్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



సిఐ డి.రాంబాబు

కోండ్రోతుపేటలో సిపిఎం బృందం పరిశీలన

ప్రజాశక్తి - ఉండి

తమ ప్రాంతంలో అపారిశుధ్యం నెలకొందని, డ్రెయినేజీ నీరు రోడ్లపైకొచ్చి దుర్గంధం వెదజల్లుతోందని కోండ్రోతుపేటకు చెందిన మహిళలు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేసిన నేపథ్యంలో గురువారం ఉండి సిపిఎం బృందం సభ్యులు ఆ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. మురుగునీరు ప్రవహించకపోవడంతో దోమలు విజృంభించి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వర్మతో ఫోన్లో మాట్లాడగా డ్రెయినేజీ నిర్మాణానికి ఇప్పటికే జిల్లా పరిషత్ నిధులు కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొట్టాడ వెంకటేశ్వరరావు, కడలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పడమటిపాలెంలో 'జనంలోకి జనసేన'

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరులోని పడమటిపాలెంలో గురువారం సాయంత్రం జనంలోకి జనసేన కార్యక్రమాన్ని పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి జనసేన సిద్ధాంతాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గవరపేటలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

గవరపేట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం టిడిపి కార్యకర్తలు నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి వాటిని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి పాముల రజినీ కుమార్, అందే కోటి వీరభద్రరావు, నల్ల మురళి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

PILLI RAJESH BABU అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది. 27-10-2010న **J2332894** నెంబరు గల పాస్‌పోర్టు మంజూరు చేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్సు కాపీలు తీయించుకునేందుకు నరసాపురం పట్టణంలో మెయిన్‌రోడ్డుకు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.

PILLI RAJESH BABU
S/o. Pilli Rajababu, D.No. 5-37/1,
Pillivari Peta, Seetharamapuram Post
Narasapuram Mandal, West Godavari Dist., A.P.

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం III వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P. No. 55/2022

బిట్వీన్:
తులా దుర్గాప్రసాద్ -పిటీషనర్
అండ్
కన్నెపాముల జోజిబాబు అండ్ 2 అదర్స్ -రెస్పాండెంట్స్

నోటీసు టూ:
నాహ జయరాజు, తండ్రి: సుందరరావు, డో.నెం. 1-137, భైరవపట్నం - 521345, ముదినేపల్లి మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబర్ M.V.O.P. లో మీరు 2వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపిచినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ఆర్డర్ వేస్తూ మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు **ది. 10-03-2023** కి వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 10-03-2023

అడపాల ప్రసన్నకుమార్
పిటిషనర్ తరుపు న్యాయవాది
భీమవరం, ప॥గో॥జిల్లా
సెల్: 9010166788, 9618166788

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా

O.S. No. 205/2017

బిట్వీన్:
వాది: దుడ వీర వెంకట సత్యవతి
ప్రతివాది: నీళ్ళ భాస్కరరావు (డైడ్) అండ్ వగైరా

1వ ప్రతివాది: నీళ్ళ భాస్కరరావు (డైడ్)

2వ ప్రతివాది: నీళ్ళ పద్మ, భర్త: (లేటు) నీళ్ళ భాస్కరరావు, డో.నెం. 15-3-8(1), రామభద్ర బడువ వీధి, బండారు మల్లేశ్వరరావు నగర్, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.

3వ ప్రతివాది: నీళ్ళ జ్యోతి, తండ్రి: (లేటు) నీళ్ళ భాస్కరరావు, డో.నెం. 15-3-8(1), రామభద్ర బడువ వీధి, బండారు మల్లేశ్వరరావు నగర్, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.

4వ ప్రతివాది: నీళ్ళ రాము, తండ్రి: (లేటు) నీళ్ళ భాస్కరరావు, డో.నెం. 15-3-8(1), రామభద్ర బడువ వీధి, బండారు మల్లేశ్వరరావు నగర్, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో 2వ, 3వ, 4వ ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు అందని దర్మిలా శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు వేసి ఉన్నారు. పై నెంబరు దావా **ది. 10-3-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున మీరు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ముందు హాజరు అయి మీ వాదనను వినిపించబడనది. లేని ఎడల మీ పరోక్షము నందు మీకు వ్యతిరేకముగా విచారణ జరుగును.

వాయిదా తేది: 10-3-2023

ఎన్.వి.పి.శేషసాయి
ఎస.సత్యనారాయణ
కె.బి.రాజశేఖర్
వాది తరుపు అడ్వకేట్స్, భీమవరం-1
ప॥గో॥జిల్లా, సెల్: 9391987799